PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083


సోమవారం 09-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 187 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## అమెరికాకు ఇరాన్ లొంగదు



- దేశాన్ని రక్షించేందుకు ప్రజలంతా ఒక్కటవ్వాలి
- అమెరికా అనకండీషనల్ సరెండర్ డిమాండ్కు ఇరాన్ ఘాటైన సమాధానం
- పొరుగు గల్ఫ్ దేశాలపై దాడులు చేయబోమని ఇరాన్ ప్రకటన
- ఇజ్రాయెల్, అమెరికా ఒత్తిడికి ఎదురొడ్డి నిలబడతామని స్పష్టం

## ఇరాన్లో అన్నింటినీ దెబ్బతీసాం



- ఆదేశ నాయకత్వం, సైన్యం, నౌకాదళం, కమ్యూనికేషన్స్ అన్నీ కుప్పకూలాయి
- ఇరాన్పై సైనిక చర్యలను ప్రశంసించిన డొనాల్డ్ ట్రంప్

## మావోయిస్టు గణపతి లొంగిపోతే పునరావాసం కల్పిస్తాం

- శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం - లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తాం
- 130 మంది మావోయిస్టులు లొంగుబాటు - రివార్డుల అందజేత



శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తామని చెప్పారు. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు కూడా లొంగిపోవాలని స్పష్టం చేశారు. 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవీకి చెందిన పీఎల్జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవీ, బడే చొక్కారావు గన్మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

## తెలంగాణ గద్దర్ ఫిల్మ్ 2025 విజేతలు






ప్రజాగాయకుడు గద్దర్ స్మారకార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన గద్దర్ ఫిలిం అవార్డ్స్కు సంబంధించిన 2025 సంవత్సరపు విజేతల జాబితా అధికారికంగా ఉత్తమ చిత్రం ఉత్తమ నటి ఉత్తమ నటుడుప్రకటించబడింది. జ్యూరీ సభ్యులు రెడీ చేసిన లిస్ట్ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అందజేసారు. ఈ సమావేశంలో నిర్మాత దిల్ రాజు, నటుడు తనికెళ్ల భరణి, రోజా రమణి, సంగీత దర్శకుడు మణిశర్మ, నటి ప్రగతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జ్యూరీ అవార్డు గ్రహీతల వివరాలను ప్రకటించారు. ఈ సందర్భంగా భారతీయ సినీ పరిశ్రమకు విశేష సేవలు అందించిన మెగాస్టార్ చిరంజీవికి ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ నేషనల్ అవార్డును ప్రకటించగా, విలక్షణ నటి జయసుధకు అక్కినేని నాగేశ్వరరావు అవార్డు దక్కింది.

## మహిళల సాధికారతే సమాజ ప్రగతికి బాట

- విద్య, ఉపాధి, స్వయం సహాయక సంఘాలతో మహిళల ఆర్థిక స్వావలంబన ప్రభుత్వ పథకాలు, సామాజిక చైతన్యంతో మహిళల ఎదుగుదల కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు మహిళల కీలక పాత్ర
- ప్రభుత్వ పథకాలతో మహిళల సాధికారతకు కొత్త దిశ
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం


## సరైన పాలసీలు, విజన్ ఉండాలి

- అప్పుడే-ఎలక్ట్రిక్ మొబిలిటీలో చైనాతో భారత్ పోటీ పడగలదు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు



## లిక్కర్లో ఆల్కహాల్ శాతాన్ని బట్టి ట్యాక్స్!

- కర్ణాటకలో నూతన చట్టం తెచ్చిన సీఎం సిద్ధరామయ్య - 60 ఏళ్ల ఎక్సైజ్ పాలసీకి మంగళం పాడిన సర్కారు - ఇక నుంచి డిస్టిలరీలు, బ్రూవరీస్లో మద్యం రుచి చూడొచ్చు



అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కర్ణాటక రాష్ట్రంలో నూతన ఎక్సైజ్ పాలసీని తీసుకువచ్చారు. శుక్రవారం కర్ణాటక విధాన సౌధలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 2026-27 ఎక్సైజ్ పాలసీని ప్రకటించారు. దీంతో 60 ఏళ్లుగా కొనసాగుతున్న ఎక్సైజ్ చట్టానికి చరమగీతం పాడినట్లయింది. నూతన సంస్కరణలతో మద్యం వినియోగదారులపై భారం మున్ముందు తగ్గనున్నది.

## 99 రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి


- హౌసింగ్ బోర్డు పరిధిలోని 5 వేల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తిచేయాలి
- తెలంగాణ హౌసింగ్ బోర్డు రిజిస్ట్రేషన్ పోర్టల్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రజాపాలన- ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్లను క్లియర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్ను మంత్రి గారు శనివారంనాడు సచివాలయంలో ప్రారంభించారు.



## మహిళల సాధికారత దిశగా కొత్త పథకం

- ప్రతి గ్రామ పంచాయతీలో మహిళా సమాఖ్య భవనం
- ములుగు జిల్లాలో శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్క
- పలు గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణానికి శంకుస్థాపన




## ఘనంగా ఎం.ఎస్. ఆచార్య విగ్రహావిష్కరణ

హైదరాబాద్ లోని గోపనపల్లి జర్నలిస్ట్ కాలనీలో స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఎస్. ఆచార్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ విలువలతో కూడిన జర్నలిజాన్ని నడిపిన వ్యక్తి ఎం.ఎస్.ఆచార్య నాటి జర్నలిజానికి నేటి జర్నలిజానికి ఎంతో తేడా ఉంది - మంత్రులు మీడియాలోకి కార్పోరేట్ రంగం అడుగుపెట్టడం ప్రమాదకరం - మంత్రి శ్రీధర్ బాబు విలువలతో కూడిన జర్నలిజం చేయండి - మంత్రి పొన్నం



# సంపాదకీయం

## దిగుమతుల సునామీలో
# దేశీయ శనగ..!



తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాలలో శనగ ఒక వాణిజ్య పంటగా మారింది. నల్లబర్లీ పొగాకు, పత్తి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలకు ప్రత్యామ్నాయంగా రైతులు శనగ వైపు మొగ్గు చూపారు. కానీ సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం వలన పీకల లోతు కష్టాల్లో మునిగిపోయారు. ఏ పంట వేయాలో తెలియక, ప్రత్యామ్నాయ పంటలు లేక రైతులు అయోమయంలో ఉన్నారు. నల్లబర్లీ పొగాకు నిషేధం నేపథ్యంలో అత్యధికంగా రైతులు శనగ పంటను సాగు చేశారు.క్వింటాలు శనగలకు రూ.5,875 కనీస మద్దతు ధరకు మార్క్‌ఫెడ్ ద్వారా రైతు సేవా కేంద్రాలలో కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. శనగలను కొంటామన్న నిర్ణయం సంతోషాన్ని కలిగించింది. కానీ ఎన్ని శనగలు కొంటారు? కోల్డ్ స్టోరేజ్‌లో శనగల మాటేమిటి? మొత్తంగా కొంటారా? లేక దళారుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తారా? విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తున్న రైతులకు నగదు ప్రోత్సాహకాల సంగతేమిటి? విదేశీ శనగల దిగుమతులను ఆపేసి వ్యవసాయం, రైతు రక్షణకు తీసుకునే చర్యలు చాలా అవసరం. వ్యవసాయ రక్షణకు తీసుకునే చర్యలపై దీర్ఘకాలిక ప్రణాలిక కావాలి. ఒకప్పుడు లాభాలను కురిపించిన శనగలు ఇప్పుడు ధర లేక రైతులను దివాళా తీయిస్తున్నాయి. ఆహారంలో పప్పుధాన్యాల అవసరం ఎక్కువగానే ఉన్నది. శరీర నిర్మాణంలో ప్రొటీన్ అవసరం గురించి డాక్టర్లు నొక్కి చెప్తున్నారు. రైతులు కష్టపడి కావల్సినంత పండిస్తున్నారు. కానీ పప్పు ధాన్యాల పంపిణీ సరిగ్గా లేదు. ఒకపక్క గోడౌన్లలో శనగలు కుళ్లిపోతుంటే మరోపక్క పేదవారికి పప్పు ధాన్యాలు అదటం లేదు. రేషన్ షాపుల ద్వారా శనగలను పంపిణీ చేస్తే ఇటు రైతులకు అటు పేద ప్రజలకు మేలు జరుగుతుంది. దేశీయ ఉత్పత్తి సరిపోయినంత ఉంది. కానీ విదేశీ ప్రభుత్వాలను తృప్తిపరచటానికి విదేశీ శనగలను దిగుమతి చేస్తున్నారు. ఇక్కడ పండే పంటలు అమ్ముడుపోవటం లేదు. రేటు రావటం లేదు. రైతులు అప్పులు పాలవుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో విస్తారంగా శనగ పంటను సాగు చేస్తున్నారు. మిగతా పంటలతో పోలిస్తే శనగ సాగు కాస్త సులభంగానే జరుగుతుంది. మన రాష్ట్రంలో 2.8 లక్షల హెక్టార్లలో శనగ పంట సాగవుతున్నది. దాదాపు 4 లక్షల టన్నుల శనగల ఉత్పత్తి జరుగుతుంది. దేశం మొత్తం మీద 115 నుండి 120 లక్షల టన్నుల వరకు ఉత్పత్తి అవుతున్నదని అంచనా. మన దేశ ప్రజల అవసరాలకు 120 లక్షల టన్నుల శనగలు సరిపోతాయి. అయితే అవసరానికి మించి నిల్వలు ఉన్నాయి. అమ్ముడుపోక కోల్డ్ స్టోరేజీలలో ఎన్ని శనగలు ఉన్నాయో లేక్కే లేదు. ఈ లెక్కను ప్రభుత్వం బయటకు తీయాలి. వాటిని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలి.విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చు, కౌలుతో సహా వ్యవసాయ ఖర్చులు అన్నీ పెరిగిపోతున్నాయి. ఎకరానికి దిగుబడి 10 క్వింటాళ్ళ నుండి ఆరేడు క్వింటాళ్ళకు పడిపోయింది. గత సంవత్సరం ఎర్రశనగలు క్వింటాలు రేటు రూ.7,200 ఉంటే ఇప్పుడు దళారులు రూ.5,000 కన్నా తక్కువకు అడుగుతున్నారు. తెల్ల శనగలు పోయిన సంవత్సరం రూ.10,200 వుంటే ఇప్పుడు రూ.5,600కు అడుగుతున్నారు. బోల్టు శనగలు గత ఏడాది రూ.15,000 ఉంటే ఇప్పుడు అడిగేవారే లేరు.ఒకపక్క గిడ్డంగుల్లో చాలినన్ని శనగ నిల్వలు ఉన్నాయి. మరోపక్క దిగుమతి సుంకాన్ని తగ్గించి, విదేశీ దిగుమతులను ప్రోత్సహిస్తున్నారు. విదేశాల నుండి అధికంగా దిగుమతులు చేయటంతో శనగ రైతుల కష్టాలు పెరుగుతున్నాయి. 2017--18 సంవత్సరాలలో శనగ దిగుమతులపై 40శాతం ఉన్న దిగుమతి సుంకాన్ని 10శాతానికి తగ్గించారు. దేశీయ శనగల ఉత్పత్తి తగ్గిపోవడం వలన, 2024 మే నుంచి 2025 మార్చి వరకు పూర్తిగా దిగుమతి సుంకాలను రద్దు చేశారు. ఉత్పత్తి పుంజుకున్న తర్వాత మళ్లీ 2025 ఏప్రిల్ నుండి 10శాతం సుంకాలను అమలులోకి తెచ్చారు. 2024--25 ఆర్థిక సంవత్సరంలో, రికార్డు స్థాయిలో 15 లక్షల టన్నుల శనగలను దిగుమతి చేసుకున్నారు. విదేశాలలో రైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు కూడా ఎక్కువగా వుండటం వలన ఉత్పత్తి ధర తక్కువ. మన రైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు లేవు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. అప్పులు పెరిగిపోతున్నాయి. వ్యవసాయ ఖర్చులు పెరిగి రైతులకు అప్పులు, వడ్డీలు పెరిగిపోతున్నాయి. ఏళ్ల తరబడి కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ ఉంచటం వలన క్వింటాలుకు రూ.150 కడుతూ ఉండాలి. బయట గోడౌన్లలో పెడదామంటే శనగలు పుచ్చిపోతున్నాయి. శీతల గిడ్డంగులలో ఖాళీ లేదు. ఒకపక్క పేరుకుపోతున్న శనగలు. మరో పక్క అప్పులు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు దివాలా తీస్తున్న తరుణంలో ఏ పంట వేయాలో తెలియనటువంటి పరిస్థితులలో, కొంచెం డబ్బులు వస్తాయనే ఆశతో నల్లబర్లీ పొగాకును సాగు చేశారు. నల్లబర్లీ పొగాకు రూ.15--18 వేల వరకు ధర వచ్చింది. పొగాకు కంపెనీలు, ప్రభుత్వం కలిసి క్వింటాల్ నల్లబర్లీ పొగాకు రేట్లను రూ.12,000 నుంచి రూ.9,000 నుంచి రూ.6,000కు తగ్గించి నిర్ణయించి రైతులకు అన్యాయం చేశారు. ఈ సంవత్సరం అసలు నల్లబర్లీ పొగాకు సాగు చేయడాన్ని నిషేధించారు. ఒకప్పుడు లాభాలను కురిపించిన శనగ సాగు ఇప్పుడు రైతుకు కంటనీరు తెప్పిస్తున్నది. బయట తెచ్చిన అప్పుల వడ్డీ పెరిగిపోతుంది. వ్యవసాయ ఖర్చులకి, ఇంటి ఖర్చులకి చేతిలో డబ్బులు లేవు. బ్యాంకర్స్, అప్పులవాళ్ళు అప్పులు ఇవ్వడం మానేశారు. ప్రభుత్వం సహాయం చేస్తే బయటపడవచ్చు. 1) రైతుల దగ్గర ఉన్నటువంటి సరుకు మొత్తం కొనుగోలు చేయాలి. ఆంక్షలు పెట్టకుండా కొనాలి. నిబంధనలను సడలించాలి. 2) కనీస మద్దతు ధర అంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసినట్లుగా ఖర్చులకు 50శాతం కలిపి చెల్లించాలి. 3) ఇదివరకు లాగా విదేశీ దిగుమతుల పైన 40శాతం దిగుమతి సుంకాన్ని విధించాలి. అలా చేస్తేనే దేశంలో ఉత్పత్తి అయిన శనగకు డిమాండ్ ఉంటుంది. 3) విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తున్న రైతులకు అమెరికాలో లాగా నగదు ప్రోత్సాహకాలను ఇవ్వాలి. 4) విదేశీ శనగల దిగుమతులను ఆపేయాలి. 5) వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడానికి, రైతు రక్షణకు తీసుకునే చర్యలను ప్రకటించి అమలుపరచాలి.

# మావోయిస్టు గణపతి లొంగిపోతే పునరావాసం కల్పిస్తాం

**శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం 130 మంది మావోయిస్టులు లొంగుబాటు**

శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తామని చెప్పారు. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు కూడా లొంగిపోవాలని స్పష్టం చేశారు. 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట చెందిన పీఎల్డీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవీ, బడే చొక్కారావు గన్మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. లొంగిపోయారు. రివార్డుల అందజేతలొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవీకి చెందిన పీఎల్‌ఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి ఇస్తోంది. తెలంగాణలో మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు తెలంగాణ పోలీసులు ముందు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టుల నుంచి పోలీసులు ఇప్పటి వరకు 266 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.ప్రస్తుతం తెలంగాణ నుంచి 7 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవీకి చెందిన పీఎల్టీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు.124 తుపాకులు, 5205 తూటాలతో సహా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి పోయారు. మావోయిస్టులు సరెండర్ చేసిన ఆయుధాలలో ఇన్సాస్, ఎల్ ఎం జి, రైఫిల్ ఒకటి, ఏకే 47 రైఫిళ్లు 31, ఇన్సాస్ రైఫిల్, 21, ఎస్ ఎల్ ఆర్ రైఫిళ్లు 20, 303 రైఫిళు 1833 ఇతర తుపాకులు ఉన్నాయి. లొంగిపోయిన వారిలో దేవీ, బడే చొక్కారావు గన్మెన్లు కూడా ఉన్నారు. ఇక, లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి ఇస్తోంది. తెలంగాణ ప్రభుత్వం జనజీవన స్రవంతిలో కలిసిపోయిన డివిజనల్ కమిటీ సభ్యుల(డివి సీఎం)కు ఐదు లక్షల రూపాయలు, ఏరియా కమిటీ సభ్యుల(ఏ సీఎం)కు నాలుగు లక్షల రూపాయలు, పార్టీ సభ్యుల (పీఎం)కు లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రకటించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం ఆయుధాలతో సహా జనజీవన స్రవంతిలో కలుస్తున్న క్యాడర్లకు అదనంగా ప్రోత్సాహకాలు అందనున్నాయి.

# మహిళల సాధికారత దిశగా మరో కొత్త పథకం

**ప్రతి గ్రామ పంచాయతీలో మహిళా సమాఖ్య భవనం శ్రీ ములుగు జిల్లాలో శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్క**

మహిళల సంక్షేమం, సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో ముఖ్యమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒక రోజు ముందుగానే రాష్ట్ర మంత్రి సీతక్క తన సొంత నియోజకవర్గమైన ములుగులో మహిళా అభివృద్ధికి దోహదపడే నూతన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి గ్రామ పంచాయతీలో మహిళా సమాఖ్య భవనం నిర్మించాలనే లక్ష్యంతో పలు గ్రామాల్లో మహిళా భవనాలకు శంకుస్థాపన చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ములుగు మండలంలోని దేవగిరి పట్నం ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచింది. శనివారం తన నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి సీతక్క దేవగిరి పట్నంతో పాటు కన్నాయిగూడెం, ఇంచర్ల, లక్ష్మీదేవిపేట గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రతి గ్రామంలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో ఈ భవనాలను నిర్మించనున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం 200 గజాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి మహిళా భవనాల నిర్మాణానికి సిద్ధం చేయాలని ఇప్పటికే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి పలు గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణానికి శంకుస్థాసన శాఖ ఆదేశాలు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మహిళా భవనాలు గ్రామీణ మహిళలకు అత్యగౌరవానికి, ఆర్థిక స్వావలంబనకు, పరస్పర ఐక్యతకు ప్రతీకలుగా నిలవనున్నాయి. స్వయం సహాయక సంఘాల సమావేశాలు నిర్వహించడానికి, మహిళలకు వివిధ నైపుణ్యాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ భవనాలు ఉపయోగపడనున్నాయి. అదేవిధంగా అవసరమైతే మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను విక్రయించే కేంద్రాలుగా కూడా వీటిని వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామ స్థాయిలో మహిళలకు బలమైన వేదిక కల్పించడమే లక్ష్యంగా ప్రతి గ్రామ పంచాయతీలో మహిళా సమాఖ్య భవనాలను నిర్మించే కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి అన్ని గ్రామ పంచాయతీల్లో మహిళా భవనాలు నిర్మించే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఎదగడానికి ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. ఆడ బిడ్డల అభ్యున్నతే రాష్ట్ర అభ్యున్నతికి మూలాధారం అని పేర్కొంటూ, సమాజంలోని అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో నిలిచేలా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఛానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, అత్మ కమిటీ చైర్మన్ కొండ రవీం దర్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, పి ఆర్ ఈ ఈ అజయ్ కుమార్, డి ఈ లింగారెడ్డి, యం పి డి ఓ యం పి ఓ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 99 రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

**- హౌసింగ్ బోర్డు పరిధిలోని 5వేల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తిచేయాలి**
**- తెలంగాణ హౌసింగ్ బోర్డు రిజిస్ట్రేషన్ పోర్టలు**
**- ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్, మార్చి 7: ప్రజాపాలన - ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్లను క్లియర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్ను మంత్రిగారు శనివారంనాడు సచివాలయంలో ప్రారంభించారు. అలాగే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పోస్టర్ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ 99 రోజుల్లో హౌసింగ్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఇండ్లు, ఫ్లాట్లు, స్థలాలను వాయిదాల రూపంలో కొనుగోలు చేశారని ఇందులో కొంతమంది అసలు మరికొంతమంది వడ్డీలు చెల్లించాలని,ఇంకొంతమంది వాయిదాల గడువు ముగిసిపోయిందని ఈ విధంగా దాదాపు ఐదు వేల మంది తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిఉందని ఈసందర్భంగా అధికారులు మంత్రిగారికి వివరించారు. దీనిపై మంత్రిగారు స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసలు, వడ్డీ, ప్రస్తుత మార్కెట్ ధరలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ పోర్టల్ వల్ల ప్రజలు ఎవరూ అధికారుల చుట్టూ తిరగవలసిన అవసరం ఉండదని, పూర్తి సమాచారం పోర్టల్ లోనే ఉంటుందన్నారు. కేటాయింపుదారులు తమ రిజిస్ట్రేషన్లు, చెల్లింపుల ధృవీకరణ మరియు ఇతర లావాదేవీల పర్యవేక్షణను ఒకే వేదిక ద్వారా సులభంగా పూర్తి చేసుకోవచ్చు.డిజిటల్ విధానం వల్ల పారదర్శకత పెరగడమే కాకుండా, పౌరులకు సేవలు మరింత చేరువవుతాయి. ఇది హౌసింగ్ బోర్డు మరియు అలాటీల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. సాంకేతికత

అందిపుచ్చుకుని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎం.ఎస్. ఆచార్య విగ్రహావిష్కరణ

తెలంగాణ పోరాటయోదుడు, సీనియర్ ప్రముఖ జర్నలి ఎం.ఎస్. ఆచార్య విగ్రహాన్ని ఈ రోజు (శనివారం) హైదరాబాద్ లోని గోపనపల్లిలోని కాలనీలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించాయ. ఎం. ఎస్. ఆచార్య కుమారుడు మాడభూషి శ్రీధర్ రూపొందించిన ఈ విగ్రహాన్ని శిల్పి ఉపేంద్ర తయారుచేశారు. ఎం. ఎస్. ఆచార్య పేపర్ బాయ్ నుంచి ఎడిటర్ గా ఎదిగి జనధర్మ, వరంగల్ వాణి వంటి పత్రికలను నడిపి ఎన్నో అంశాలను వెలుగులోకి తీసుకొచ్చారనీ ఆయన లాంటి జర్నలిస్టులు నేటి తరం వారికి ఎంతో స్ఫూర్తి అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, పదిమందికి విషయాలు తెలియాలని తపించేవారన్నారు. ఎం. ఎస్. ఆచార్య వివిధ పత్రికల్లో పనిచేసి, అక్షరాన్ని నమ్ముకున్న వ్యక్తి గా, చరిత్రలో నిలబడే వ్యక్తిగా పేరుతెచ్చుకున్నారని అన్నారు. ఇక వారికుమారుడు మూడభూషి శ్రీధర్ కూడా వారి తండ్రి వదలిన విలువలను ముందుకు తీసుకువెళు న్నారని పేర్కొన్నారు. ఎం.ఎస్. ఆచార్య గారి విగ్రహ ఆవిష్కరణ కు రావడం మాకు గొప్ప అవకాశమని చెప్పారు. అక్షరం అమ్ముడుపోయే వస్తువు కాదు.. సామాజిక చైతన్యం రావాలని, కొత్త తరం జర్నలిస్టు సోదరులకు అనేక అంశాలు ఇంకా నేర్చుకోవాలనీ, మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా జర్నలిజం మారదు కూడదని ఆయన అభిప్రాయపడ్డారు. కార్పోరేట్ రంగం మీడియాలో అడుగుపెట్టడం శు భపరిణామం కాదనీ, అందర్ని డిక్టేట్ చేయడం, జర్నలిజాన్ని డికేట్ చేయడం సరికాదని అన్నారు. జర్నలిజం ఫీల్డ్ లో కూడా రెడీమేడ్ కాకూడదనీ, గతంలో ఒక జర్నలిస్ట్ క్యారెక్టర్ చూస్తే ఒక ఇనిస్ట్యూట్ లా ఉండేదనీ నేడు ఆ పరిస్థితి లేకపోవడం శోచనీయమనీ, విలువలతో కూడిన జర్నలిజాన్ని ముందుకు తీసుకువెళ్లే బాధ్యత నేటి తరం పై ఉందన్నారు. జనధర్మ పత్రిక మళ్లీ రావడం చాలా సంతోషకరమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణలో నాటి తరం నుంచి నేటి తరం వరకూ అందరికీ స్ఫూర్తిని అందించిన ఎం.ఎస్. ఆచార్య అన్నారు. వ్యక్తి గ్రామీణ ప్రాంతంలో చిన్న పత్రికలు ఎంతో ప్రముఖపాత్రను పోషించాయనీ అందులో జనధర్మ, వరంగల్ వాణి చాలా కీలక పాత్ర పోషించాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అందరిపార్టీ అనీ జర్నలిస్టులకు న్యాయం చేస్తుందన్నారు. మేం ప్రజాస్వామ్యాన్ని విశ్వసించాము. అందుకే మేం ఇంతవరకూ పేపర్, ఛానల్ పెట్టలేదన్నారు. జర్నలిస్టులు విమర్శలు చేయవచ్చు. కానీ విలువలతో కూడా విమర్శలు చేస్తే ఎవరీ ఇబ్బంది ఉండదనీ, ప్రముఖులను మార్గదర్శంగా తీసుకొని నేటి తరం మీడియా ముందుకు వెళ్లాలని పొన్నం ప్రభాకర్ కోరారు. మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎం.ఎస్. ఆచార్య గారు కేవలం వరంగల్ కే పరిమితం అయ్యారు, వారు హైదరాబాద్ లో ఉండి ఉంటే ఎక్కడో ఉండేవారన్నారు. వరంగల్ లో జర్నలిస్ట్ అంటే ఎం ఎస్ ఆచార్యగారే. ఆయన వద్ద చాలా మంది పనిచేశారు. వారి నుంచి ఎంతోమంది జర్నలిస్టులు ఎంతో నేర్చుకున్నారని అన్నారు.

# భారతీయ జనతా పార్టీ జగిత్యాల్ నియోజకవర్గ కార్యాలయం "కమల నిలయం" లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 08.

ఈ సందర్భంగా ఐతీ.భోగ శ్రావణి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు,మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అమే ఆకాంక్షించారు కానీ రాజకీయాలలో మహిళలను అన్గదొక్కే ఆలోచనలు జగిత్యాల నియోజకవర్గం లో జరుగుతున్నాయి..స్థానిక మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కి సహకరించతేలేదు.. అని అన్నారు..కానీ నియోజకవర్గ పరిధి లో గల రోల్లవాగు ప్రాజెక్ట్ గురించి ఎంపీ అరవింద్ గారు కేంద్ర మంత్రివర్యులను లిఖితపూర్వకం అడగగా, దానికి కేంద్ర మంత్రివర్యులు సంబంధిత లేఖ లో పరివేష్ 2.0 పోర్టల్ లో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రపోసల్ పెట్టలేదు అని స్వయానా కేంద్రమంత్రి గారు లిఖితపూర్వకంగా తెలిపారు నగర్ వాన్ యోజనా కింద ఎంపీ గారు జగిత్యాల నియోజకవర్గం కి 2కోట్లు శాంక్షన్ చూపించగా, మొదటి విడత 1.4 కోట్లు విడుదల అయ్యాయి, దానికి సంబంధిత ఖర్చు వివరాలు కేంద్రప్రభుత్వంకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించలేక పోవడం వల్ల మిగిలిన 60లక్షలు విడుదల చేయలేదు, అని కేంద్ర మంత్రివర్యులు భూపేందర్ జి లిఖియాహపూర్వకంగా అందించడం జరిగింది. 1.4కోట్ల వివరాలు ఏవీ అని ప్రజలకు తెలపాలి అని ఎమ్మెల్యే ను. భోగ శ్రావణి డిమాండ్ చేశారు కేంద్రం నుంచి చీస 61 ,63 కింద బ్రిడ్జిలు, అండర్పాస్ లు ఎంపీ అరవింద్ గారు నిధులు కేంద్రం నుండి మంజూరు చేయించారు... గారికి ఈ విషయం కూడా తెలీదా ..జగిత్యాల ప్రజల చిరకాల కోరిక యావర్ రోడ్ ఎందుకు చేయలేకపోతున్నారు ..ప్రధాని నీ చదువుకోలేదు అని విమర్శించడం ఏమిటీ..మోడీ పేరు ఉచ్చరించే అర్హత లేదు మీకు....వారిని వివిధ దేశాధి నేతలే అనుసరిస్తున్న పరిస్థితి ప్రజలు గమనిస్తున్నారు .కేంద్రియ విద్యాలయం వల్ల పట్టణ, గ్రామాల విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది, నుంచి మన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది, దీనికి ఏమ్మెల్యే గారు ఎందుకు అడ్డుపడ్తున్నారు 10 ఎకరాల స్థలం ఎందుకు ఇవ్వలేకపోతున్నారు..చలిగల్ లో కాకుండా మీ సొంత లాభం కోసం మీ గ్రామం లో ఏర్పాటు చేయాలని ఎందుకు అంటున్నారు..మామిడి మార్కెట్ కు 25ఎకరాల స్థలం ఇచ్చిన మీరు కేంద్ర విద్యాలయం కు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు.. సమాధానం చెప్పాలి మున్సిపల్ ఛైర్పర్సన్ గా నేను ఉన్నపుడు ఎవరితో మాట్లాడినా మీరు తట్టుకోలేకపోయారు నేను మున్సిపల్ ఛైర్పర్సన్ గా వున్నపుడు మీరు ఎలా నో అలాగె కాంగ్రెస్ నుంచి జీవన్ రెడ్డి గారు అరవింద్ అన్న ఎంపీ మీరు అభివృద్ధి గురించి అందరిని కలిసి పని చేస్తున్నా అని అన్నారు కదా అలాగే అభివృద్ధి కోసం అందరిని కలుపుకొని వెళ్తేనే కదా నా మీద అక్కసు నేను ఎంపీ అరవింద్ తోనే కాదు మ్మెల్సీ జీవన్ రెడ్డి తో కూడా మంచిగా ఉండేదని ఎప్పుడు కూడా అందరితో కలిసి ఉంటా, మీకు ఎంపీ తో మాట్లాడితే కోపంతో మాట్లాడితే కోపం, నిన్ను చేసిన కవిత గారితో మాట్లాడితే కోపం, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీర్ తో మాట్లాడిన కోపం..... ఆఫీసర్ ల తో మాట్లాడితే



తట్టుకోవు నా మున్సిపల్ ఎంప్లాయ్ కూతురు కరోనా టైం లో సీరియస్ ఉంటె ఎంపీ గారి తో మాట్లాడితే వెంటనే రెయిన్బో హాస్పిటల్ వెల్లి వాళ్లకు తన ఫౌండేషన్ నుంచి హెల్ప్ చేసారు, అప్పుడే అన్నారు మంచి భవిష్యత్ ఉంది అమ్మ మీకు మీలాంటి మహిళా నాయకురాలు రాజకీయాల్లో రాణించాలి అని అన్నారు,నువ్వు ఎంత మంది వేరే పార్టీ నాయకులని అడిగావు పార్టీ మారమని,మిమ్మలిని రాజకీయాల్లోకి తీసుకువచ్చిన కవిత జైలు లో ఉంటే కనీసం కలవకుండా రాత్రి కి రాత్రి దొంగ లాగా వెళ్ళి పార్టీ మారింది మీరు కాదా..

నా పదవికి రాజీనామా చేసినాక ఒక నెల తరువాత పెద్దలు ఈటెల రాజేందర్ అన్న, అరవింద్ అన్న నా ఇంటికి వచ్చి ఆడబిడ్డ కు అన్యాయం జరిగింది మీకు మేము తోడుగా ఉంటాం అని హామీ ఇచ్చి ఎంతోమంది బీజేపీ కార్యకర్తలు మీరు రండి మేము మీకు సపోర్ట్ చేస్తాం అని అన్నాక అధికార పార్టీ ని 2సంవత్సరాల పదవీకాలం వదులుకొని నేను పార్టీ మారాను నీలాగా అధికారం కోసం ఒక పార్టీలో గెలిచి అర్ధరాత్రి ఇంకో పార్టీలోకి మారలేదు..ఎంపీ కి మీ గురించి తెలిసిన తర్వాత ఆయన ఉన్నది ఉన్నట్లుగా మాటాడారు..కేంద్రం నుండి 60 కోట్ల నిధులు ఎంపీ జగిత్యాల కు మంజూరు చేయించారు..ఎన్ని నిధులు కేంద్రం నుండి వచ్చినా ఎక్కడికి వెళు _న్నాయి.. తెలవడం లేదు..మీ సొంత లాభాల కోసం కాంట్రాక్ట్ పనులు చేయిస్తున్నారు..మీ పనుల బిల్లు ల కోసం వెళ్ళి మంత్రులను కలుస్తున్నారు ఫోటో లు పెట్టుకుంటున్నారు తప్ప ప్రజలకు నియోజకవర్గం కి ఏమి చేయట్లేదు అభివృద్ధి, సంక్షేమం ఎజెండా గా బీజేపీ ముందుకు వెళ్తుంది..ప్రజల ఆశీర్వాదం తో నేను ముందుకు వెళు _న్న..ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ 5వ వార్డు కౌన్సిలర్ వేముల శ్రీనివాస్,42వ వార్డ్ కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, 45వ వార్డ్ కౌన్సిలర్ గట్టిపెల్లి మానస-జ్ఞానేశ్వర్,పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఆముదరాజు, సిరికొండ రాజన్న,ఇట్యాల రాము,పవన్ సింగ్,రవితేజ, కాశెట్టి తిరుపతి, కడార్ల లావణ్య,సింగం పద్మ, మామిడాల కవిత, బద్దల గంగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తఫానగర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**- సర్పంచ్ .బండ సుకన్య...**

మేకార్తి దినపత్రిక మార్చ్ 8 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో సర్పంచ్ బండ సుకన్య దేవయ్య తడి చెత్త పొడి చెత్త వేరు వేరుగా సేకరించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ మారబోయిన లావణ్య చర్పల్లి సరస్వతి నాయకులు బండ దేవయ్య మారబోయిన రాములు తదితరులు పాల్గొన్నారు

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్:



మేకార్తి దినపత్రిక మార్చి 8 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని నూతన వధూవరుల చే మొక్కలు నాటిచిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన రాష్ట్ర కోర్డినేటర్ చెప్యాల రాజేశ్వర్ రావు.ఈ సందర్భంగా నూతన వధూవరులు ప్రశాంత్ రెడ్డి- శృతి మాట్లాడుతూ ఆత్మీయులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మా వివాహ వేడుక సందర్భంగా మొక్కలు నాటడం సంతోషంగా ఉందన్నారు.. మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా చేపట్టిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. చెప్యాల రాజేశ్వర్ రావు మహిళా మణిలకు ఆత్మీయులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో.హరిత సేన గజ్వేల్ కోర్డినేటర్ అనిల్ మొగిలి మరియు మహిళా మణిలు ఇట్టి రెడ్డి అర్చన, ఇట్టి రెడ్డి కృత్తిక, వార్షిక, రమ్య, స్పందన, శ్రావణి, రచన తదితరులు పాల్గొన్నారు.

# తగిన గుణపాఠం చెప్తాం కాంగ్రెస్ పార్టీకి

**- మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**

మేకార్తి దినపత్రిక మార్చి 8 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాలల ద్రోహి అబద్ధాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాలలు అందరు ఐక్యమత్యంతో పార్లమెంటు ఎలక్షన్లో మద్దతు తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించినప్పటికీ రేవంత్ రెడ్డి మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతే ఊరుకునే ప్రసక్తి లేదని చంద్రబాబుకు పట్టిన గతే నీకు పడుతదని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు వచ్చే ఎలక్షన్లో తగిన గుణపాఠం చెప్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు మొన్న జరిగిన తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ ప్రతినిధులు ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ఎస్సీ వర్గీకరణ విషయంలో న్యాయం న మాదిగల పక్క న ఉన్నది అనడం చాలా విడ్డూరకరం ప్రభుత్వం దగ్గర నివేదిక లేదు అలాంటప్పుడు అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటు.అదేవిధంగా గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలిచినరని చెప్పడం ఇది చాలా దురదృష్టకరం మాలలు అందరు కలిసి బహిరంగంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాము తెలంగాణలో జాతీయ మాలల ఐక్యవేదిక తెలంగాణ




జిల్లాలలో ఉన్నటువంటి 119 నియోజకవర్గాల్లో ప్రతి జిల్లా లో ప్రతి గ్రామస్థాయి నుండి మండల స్థాయి మరియు జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్క మాల కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపినారు ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా కొనసాగుతుంది అంటే అది కేవలం మాలలు చేసిన కృషి పట్టుదల అ విషయాన్ని రేవంత్ రెడ్డి గారు మర్చిపోయారు., మాదిగ సోదరులు అనేక పత్రికలలో మరియు యూట్యూబ్ ఛానల్ లో మరియు బహిరంగ ప్రకటన బిజెపికి మంద కృష్ణ మాదిగ మరియు మాదిగ నాయకులు మద్దతు తెలిపారు ముఖ్యంగా ఏ పార్టీలో ఉన్న బిజెపికి ఓటు వేయాలని మందకృష్ణ మాదిగ మరియు మాదిగ నాయకులు తెలిపారు మీకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిసి కూడా వ్యతిరేకంగా మాట్లాడడం ఇది కాంగ్రెస్ పార్టీకి చాలా దురదృష్టం అదేవిధంగా రాబోయే ఎలక్షన్లో తగిన గుణపాఠం చెబుతామని కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాలలందరూ రాజీనామా చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు

# పిల్లల భద్రత కోసం అందరూ అప్రమత్తంగా ఉండాలి.

మేకార్తి దినపత్రిక మార్చి 08/3/26 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ లచ్చపేట బీసీ కాలనీలో పిల్లలను ఎత్తుకుపోయే అనుమానంతో ఒక ఆడవ్యక్తి కనిపించింది అని సమాచారం వచ్చింది. అందరూ జాగ్రత్తగా నీ ఉండండి. ఆమెను ఫోటో షేర్ చేయడం జరిగింది మన పిల్లల భద్రత కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి దుబ్బాక మున్సిపాలిటీ లోని 19వ వార్డు అక్క చెల్లెలు మరి అన్నదమ్ములు చిన్నపిల్లల్ని బయటకు రాకుండా చూడాలని కోరుచున్నాను అలాగే దుబ్బాకలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుచున్నాను అలాగే కామారెడ్డి లోని పట్టణంలో పదిమంది పిల్లల్ని సెంటు బాటిల్ స్ప్రే మీద చెల్లి వాళ్ళు మత్తులో వెళ్ళగానే పిల్లల్ని ఎత్తుకపోవడం జరిగింది అందరూ జాగ్రత్తగా ఉండాలని కోరుచున్నాను వడిచర్ల వెంకటేశం 19వ ఇంచార్జ్

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గారికి మరియు మహిళా కౌన్సిలర్లకు సన్మానం చేసిన వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్,, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 08.

మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు ఉదయం మినీ స్టేడియం నర్సంపేట యందు వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ మరియు నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్,, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ పెండెం శ్రీ లక్ష్మీ-రామానంద్ గారికి మరియు మహిళా కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ ,నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్,, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ మరియు మహిళ



కౌన్సిలర్లు నూతన ఉత్సాహంతో మంచి పాలన అందించాలని, నర్సంపేట ప్రాంతంలో క్రీడలు అభివృద్ధికి, మిని స్టేడియంలో సౌకర్యాల ఏర్పాటుకు, స్టేడియం అభివృద్ధికి వాకర్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు..ఈ సందర్భంగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ పెండం శ్రీలక్ష్మి- రామానంద్ మాట్లాడుతూ మా యొక్క మున్సిపల్ కార్యవర్గ ఆధ్వర్యంలో నర్సంపేట ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి మరియు మినీ స్టేడియంలో సౌకర్యాల ఏర్పాటుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు..

ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు హైమద్, ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, సహాయ కార్యదర్శి గండు రవి గౌడ్, సారంగపాణి, ప్రచార కార్యదర్శి అశోక్ , స్టేడియం ఇన్చార్జి కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్ , స్టేడియం ఇన్చార్జి రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్ మరియు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక.


మేకార్తి దినపత్రిక మార్చి8 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ,99 రోజుల కార్య చరణ ప్రణాళికలో భాగంగా, మహిళలందరికీ తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట గురించి అవగాహన కల్పించడంతోపాటు , డంపింగ్ షెడ్డు ను సందర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచి గొర్రె శ్రీనివాస్ , ఉప సర్పంచ్ వట్టిపల్లి ఆగయ్య , వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు పాల్గొనడం జరిగింది.

# ఒక గొప్ప శుభవార్త.

మేకార్తి దినపత్రిక మార్చి 8 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




మార్చ్ 11 వ తేది బుధవారం మధ్యాహ్నం3గం. లకు రోజున మన సిద్దిపేట లో మహిళా దినోత్సవం సంబరాలు విశాల షాపింగ్ మాల్ సిద్దిపేట వారి ఆధ్వర్యంలో గ్రాండ్ గా జరగబోతున్నాయి. ఆటలు,పాటలు మరియు డ్యాన్సులు అన్ని రకాల ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రాం. మనం ఎన్ని రోజులుగా ఎదురు చూస్తున్న ఈ ప్రోగ్రాం సమయం వచ్చేసింది. ఈ మంచి అవకాశాన్ని ఎవరు మిస్ అవ్వకండి.. ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న విజేతలకు మన ఆడవారికి ఇష్టమైన మంచి మంచి బహుమతులు కలవు.. ప్రతి ఒక్క మహిళకు రిటర్న్ గిఫ్ట్ కలదు. ఈ ప్రోగ్రాంలో జరిగే పోటీలలో పాల్గొనేవారు పేరు రాయించుకోగలరు. 1. భరతనాట్యం( చిన్నపిల్లలు )2. సాంప్రదాయ దుస్తుల అలంకరణ పోటీలు( పెళ్లి అయిన మహిళలకు )3. డ్యాన్సులు ( మహిళలు/ పిల్లలు) ఈ పోటీలలో పాల్గొనే మహిళలు పేరు వ్రాయించుకోగలరు.. కొద్ది మందికి మాత్రమే అవకాశం కలదు. ఇంకా చాలా చాలా పోటీలు కలవు.. ఈ ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రామ్కి మహిళలు అందరూ ఆహ్వానితులే.. సిద్దిపేట మరియు చుట్టుపక్కల ఊరి మహిళలకు మాత్రమే అవకాశం.. అందరూ సిద్ధంగా ఉండండి ఫుల్ ఎంజాయ్ చేద్దాం.. పోటీలలో పాల్గొందాం బహుమతులు గెలుచుకుందాం .గమనిక: ప్రోగ్రాం కి వచ్చిన ప్రతి ఒక్క మహిళకు రిటర్న్ గిఫ్ట్ మరియు డిస్కౌంట్ కార్డు ఇవ్వబడును. స్థలం: దేవి గార్డెన్స్, సిద్దిపేట, కరీంనగర్ రోడ్.ఇట్లు : మంచాల.సౌజన్య , చకిలం శాంతి, 7013343782, 9346775413 ,9290688331

# మెడిసిన్‌లో అమ్మాయిల హవా

**- కరీంనగర్ రూరల్ విజయ్ మోహన్ రెడ్డి**
**- 65 శాతం సీట్లు వారివే**
**- యూజీ, పీజీ, డెంటల్‌లో స్పష్టమైన ఆధిక్యం**
**- నీట్ రాసేవారు, టాపర్స్ లోనూ వారే ఎక్కువ**
**- రాష్ట్రంలో నాలుగేళ్లలో మెడిసిన్‌లో 30,826 మంది అమ్మాయిలు**





మే కీర్తి దినపత్రిక మార్చి8

రెండుమూడు దశాబ్దాల క్రితం వరకు ఇంటికే పరిమితమైన మహిళలు.. నేడు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా దూసుకుపోతున్నారు. తాము ఎందులోనూ తక్కువ కాదు అని నిరూపిస్తున్నారు. వైద్య వృత్తిలోనూ వారి సంఖ్య వేగంగా పెరుగుతోంది. క్లిష్టమైన వైద్య విద్యలో అమ్మాయిలు దూసుకుపోతున్నారు. రాష్ట్రంలో ఈ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. మొత్తం వైద్యవిద్య సీట్లలో దాదాపు 65 శాతం అమ్మాయిలే సొంతం చేసుకుంటున్నారు. దంత వైద్యంలో అయితే ఏకంగా 80 శాతం సీట్లలో అమ్మాయిలు పాగా వేశారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో మెడిసిన్ కోర్సుల్లో 30,826 మంది అమ్మాయిలు చేరారు. ఇదే సమయంలో ఈ కోర్సుల్లో చేరిన అబ్బాయిల సంఖ్య 16,424 మాత్రమే. రాష్ట్రంలోని ప్రభు త్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో గత నాలుగేళ్ల గణాంకాలను పరిశీలిస్తే ఏటా ఎంబీబీఎస్ ప్రవేశాల్లో 62-66 శాతం అమ్మాయిలే ఉన్నారు.

2022-23 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 6,714 ఎంబీబీఎస్ సీట్లుంటే.. వాటిలో 4,156 (61.90 శాతం) సీట్లు అమ్మాయిలు సొంతం చేసుకున్నారు. 2023-24 ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 8,265కు చే రగా, అందులో 5,085 (61.52 శాతం) సీట్లు అమ్మాయిలు ఎగరేసుకుపోయారు. 2024-25లో సీట్ల సంఖ్య 8,414కు పెరిగితే.. అమ్మాయిలు 5,216 (62 శాతం) సీట్లు దక్కించుకున్నారు. 2025-26లో ఎంబీబీఎస్ సీట్లు 8,180 ఉండగా, 5,407 (66 శాతం) సీట్లలో అమ్మాయిలు చేరారు. ఇక పీజీ మెడికల్ సీట్ల విషయానికి వస్తే.. 2022-23లో 65.20శాతం, 2023-24లో 63.56 శాతం, 2024-25లో 63.13శాతం, 2025-26లో 63.66 శాతం సీట్లు అమ్మాయిలే దక్కించుకున్నారు. డెంటల్ కోర్సుల్లో గత నాలుగేళ్లలో వరుసగా 83.82, 79.88, 78.94, 77.44 శాతం సీట్లలో అమ్మాయిలే చేరారు.

**మెడిసినే ఎందుకంటే..**

ప్రస్తుతం సమాజంలో వైద్య వృత్తికి ఎక్కువ గౌరవం ఉంది. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు మెడిసిన్ చదువుతున్నారు అని చెప్పుకోవడాన్ని గర్వంగా భావిస్తున్నారు. దీనికితోడు మెడిసిన్ పూర్తిచేసి, వృత్తిలో ప్రావీణ్యంసంపాదిస్తే జీవితాంతం ఆర్థిక భరోసా ఉంటుందన్న నమ్మకం ఉంది. గతంలో అమ్మాయిలను సాఫ్ట్‌వేర్, టీచింగ్ వైపు పంపేవారు. ఇప్పుడు తల్లిదండ్రులు తమ కూతుళ్లను వైద్యులుగా చూడాలని కోరుకుంటున్నారు. తెలంగాణలో గత నాలుగేళ్లలో ప్రభుత్వ వైద్య కళాశాల సంఖ్య 35కు పెరిగింది. ఎంబీబీఎస్, పీజీ మెడిసిన్ సీట్లు పెరగటంతోపాటు స్థానిక రిజర్వేషన్ల వంటివి కూడా అమ్మాయిలు మెడిసిన్ వైపు మళ్లేందుకు కారణమయ్యాయి. మెడిసిన్ చదివేందుకు కావాల్సిన ఓపిక, ఏకాగ్రత అబ్బాయిలతో పోల్చిస్తే అమ్మాయిల్లో ఎక్కువగా ఉంటోందని నిపుణులు అంటున్నారు. అందుకే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష నీట్ రాసే వారిలో అమ్మాయిలే ఎక్కువగా ఉంటున్నారని చెబుతున్నారు. తెలంగాణలోనే కాకుండా కేరళ, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో కూడా ఇదే ట్రెండ్ కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా నీట్ ఉత్తీర్ణత శాతంలోనూ, టాప్ ర్యాంకర్లలోనూ అమ్మాయిల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్య శాఖ గణాంకాల ప్రకారం దేశంలో రిజిస్టర్డ్ డాక్టర్లలో మహిళల సంఖ్య వేగంగా పెరుగుతోంది.

**భద్రత, గౌరవం**

వైద్యవృత్తిలో పని వాతావరణం బాగుంటుంది. నిర్ణీత పనిగంటలు ఉంటాయి. భద్రత ఉంటుంది. అందరూ కలసి పనిచేసే వాతావరణం ఉంటుంది. వీటితోపాటు సమాజంలో గౌరవం ఉంటుంది. అలాగే ఓపిక కూడా అమ్మాయిలకు కాస్త ఎక్కువే. ఈ కారణాలతోనే అమ్మాయిలు ఎక్కువగా మెడిసిన్‌లో చేరుతున్నారు. అయితే, ఈ వృత్తిలో ఆర్థికంగా స్థిరపడాలంటే చాలా సమయం పడుతుంది. అందుకే అబ్బాయిలు ఇటువైపు రావడం లేదన్న అభిప్రాయాలున్నాయి.???డాక్టర్ రాజారావు, అడిషనల్ డీఎంఈ, ప్రిన్సిపాల్, ఉస్మానియా మెడికల్ కాలేజీ, హైదరాబాద్

## వంటమిత్రకు మరో అవార్డు లేదా దమ్మన్నపేట్ విద్యార్థులకు ఇన్నోవేషన్ ఎక్స్ ప్రెస్ అవార్డ్

మేకార్తి దినపత్రిక మార్చు 08 గంభీరావుపేట మండల రిపోర్టర్



అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ మరియు కాగ్నిజెంట్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన "ఇన్నోవేషన్ ఎక్స్ప్రెస్" రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో దమ్మన్నపేట్ 8వ తరగతి విద్యార్థులు పొన్నాల లోహిత, కోల లాస్య ప్రియ లు, అద్భుత ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమం మార్చి 6, 7 తేదీలలో సికింద్రాబాద్‌లోని తెలంగాణ గార్డెన్ హాల్‌లో రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర వ్యాప్తంగా 272 మంది విద్యార్థులు ఈ వైజ్ఞానిక ప్రదర్శన కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా, అందులో నుంచి అత్యుత్తమ 65 ఆవిష్కరణలను ఎంపిక చేసి వారికి తుది పోటీని నిర్వహించారు. ఈ పోటీలలో గైడ్ టీచర్ సంపత్ కుమార్ మార్గదర్శకత్వంలో పొన్నాల లోహిత, కోల లాస్యప్రియ విద్యార్థినులు రూపొందించిన "వంటమిత్ర" అనే వినూత్న ఆవిష్కరణతో అద్భుతమైన ప్రదర్శన చేసి మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. విజేతలకు 10 వేల నగదు తో పాటుగా, జ్ఞాపిక ము అగస్త్య ఫౌండేషన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బలరాం మరియు నటేష్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు విద్యార్థులను అభినందించారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**- కుటుంబాల అభివృద్ధిలో మహిళల పాత్రే కీలకం**
**- సర్పంచ్ మల్లు గారి పద్మ.**

మేకార్తి దినపత్రిక మార్చి 8గంభీరావుపేటమండలరిపోర్టర్



రాజన్న సిరిసిల్లగంభీరావుపేట సర్పంచ్ మల్లు గారి పద్మమాట్లాడుతూ
మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే ఆ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని సర్పంచ్ మల్లు గారి పద్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మాట్లాడుతూ మహిళలు పిల్లల చదువులతో పాటు కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసే విధంగా మహిళలు ముందుండాలి అప్పుడే ఆ కుటుంబాల ఆర్థికంగా ఎదుగుతాయన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు చిరు సన్మానం



మేకార్తి దినపత్రిక మార్చి 8:

ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గూడెం గ్రామంలో... మన గ్రామాన్ని నిరంతరం పరిశుభ్రపరచి అందంగా తీర్చిదిద్దే మన గ్రామపంచాయతీ పరిశుద్ధ (మహిళ) కార్మికులను... బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో వారికి చిరు సన్మానం చేయడం జరిగింధి.. ఈ కార్యక్రమం లో బీజేపీ కుటుంబసభ్యులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

మేకార్తి దినపత్రిక మార్చి 8 .



చేర్యాల పట్టణం ఇండియా మిషన్ కాంపౌండ్ ఆవరణలో స్థానిక సంఘ సేవకురాలు పొన్నం కమలను దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్ ఘనంగా సన్మానించారు. కర్రోళ్ల అన్నమ్మ మాట్లాడుతూ మహిళల హక్కులు, సమానత్వం, సాధికారతను ప్రోత్సహించడానికి మరియు మహిళలు సాధించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ విజయాలను గుర్తించడానికి జరుపుకుంటారు. సమాజంలో మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా, వారికి సమాన అవకాశాలు, గౌరవం కల్పించాల్సిన అవసరం గురించి అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోళ్ల అన్నమ్మ నవజీవన్ అన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్.

**1,25,000(లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు) ఎల్ వో సి అందజేసిన నాగపురి కిరణ్ కుమార్ గౌడ్.**

మేకార్తి దినపత్రిక మార్చి 8 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ .



జనగాం నియోజక వర్గం చేర్యాల మండలం తాడూరు గ్రామం యాదవ కుటుంబానికి చెందిన నూకలదేవేందర్ యాదవ్ చాలా సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీ లో పనిచేస్తున్న కుటుంబం. వీరి కుమార్తె అనూష కాలు ఆపరేషన్ కోసం పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం కాగా ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ వద్దకు తీసుకెళ్లగా వారు పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ (ఎమ్మెల్సీ) దృష్టి కి తీసుకెళ్లడం జరిగింది. తక్షణం స్పందించిన పీసీసీ చీఫ్ మహేష్ 1,25,000(లక్ష ఇరువై అయిదు వేల రూపాయలు) ఎల్ఓసి(సి ఎం ఆర్ ఎఫ్) ద్వారా మంజూరు చేయించడం జరిగింది. ఇట్టి మంజూరు పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ అనూష కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కిరణ్ కుమార్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఈరు రామలింగం, నూకల దేవేందర్, నూకల విజయ్, నూకలస్వామి, మరబోయిన స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నరు.

## ప్రజల ఆరోగ్యం కోసం వెంటనే స్పందించిన చొప్పరి జయశ్రీ వేణు

మేకార్తి దినపత్రిక మార్చి 8 విజయ్ మోహన్ రెడ్డి కరీంనగర్ రూరల్ రిపోర్టర్



కరీంనగర్ 12 వ డివిజన్ కార్పొరేటర్ ప్రజల ఆరోగ్యం మరియు పరిశుభ్రత దృష్ట్యా మా శ్రీరామ కాలనీ ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలంలో చెత్త, మొలకలు మరియు మురుగు నీరు పేరుకుపోవడం వల్ల దోమలు, ఈగలు పెరిగి కాలనీ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ సమస్యను స్థానిక 12 వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు గారి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందితో మాట్లాడి ఆ ప్రదేశాన్ని శుభ్రపరచే చర్యలు తీసుకున్నారు. దీంతో కాలనీ ప్రజలు సమస్యను వెంటనే పరిష్కరించిన డివిజన్ కార్పొరేటర చొప్పరి జయశ్రీ వేణులకు కాలనీ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ , సభ్యులు గోపాల్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి మరియు ఇతర కాలనీ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు డీఈఓ ఆఫీస్ లో

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చి08.



ఏ సి ఎల్ బి డ డీఈవో కార్యాలయం, కరీంనగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ సి ఎల్ బి మేడం డా. అశ్విని తనాజీ వాఖడే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడం కేక్ కట్ చేసి సి ఆర్ పి ఎస్ మరియు డీఈవో కార్యాలయ సిబ్బందికి బహుమతులు అందజేశారు. అనంతరం ఏడి మాధవి మరియు ఏ సి జి ఈ సంధ్యారాణి , డా. అశ్విని తనాజీ వాఖడే మేడమ్‌ని సన్మానించారు. ఈ సందర్భంగా మేడం మాట్లాడుతూ మహిళల సాధికారత, వారి విధుల్లో భద్రత, ప్రోత్సాహం మరియు అన్ని రంగాల్లో మహిళలకు మద్దతు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళా సిబ్బంది తమ విధుల్లో చూపుతున్న అంకితభావాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు మిలుకూరి శ్రీనివాస్, కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు మరియు మహేందర్ పాల్గొన్నారు. మహిళా సిబ్బంది అందరూ కార్యక్రమంలో పాల్గొని మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుక మహిళల గౌరవం, గుర్తింపు మరియు సాధికారతను ప్రతిబింబించింది.

# 14-15 ఏండ్లలోపు బాలికలు హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేయించాలి

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల జీ జీ హెచ్ లో హెచ్ పీ వీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం
- మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు: కలెక్టర్

మేకార్తి దినపత్రిక, మార్చ్ 08 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



జిల్లాలోని 14 నుంచి 15 ఏండ్ల వయసులోపు బాలికలకు హెచ్ పీ వీ (హ్యూమన్ పాపి లోమా వైరస్) వ్యాక్సిన్ వేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. గర్భాశయ క్యాన్సర్ నివారించేందుకు హెచ్ పీ వీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. గర్భాశయ క్యాన్సర్ నివారించేందుకు 14 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలోపు బాలికలకు అనగా (ఏప్రిల్1 తేదీ 2011- మార్చి31 తేదీ 2012 మధ్య పుట్టిన) పలువురికి వ్యాక్సిన్ లు వేశారు. అనంతరం వారికి వాక్సినేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గర్భాశయ క్యాన్సర్ నివారించేందుకు 14 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలోపు బాలికలకు ఆడపిల్లల తల్లిదండ్రులు బాధ్యత వహించి హెచ్ పీ వీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని పిలుపు ఇచ్చారు. జిల్లాలో 3, 773 మంది బాలికలను గుర్తించారని, బాలికల తల్లిదండ్రులు గుర్తింపు కార్డుతో వచ్చి వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి, వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి, ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ పంపిణీ మొదలు పెట్టామని తెలిపారు. మహిళా దినోత్సవ వేడుకలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, డీఎం హెచ్ ఓ రజిత, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని 22 ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు



మేకార్తి దినపత్రిక 08-మార్చ్ ఇల్లంతకుంట మండల రిపోర్టర్ ఎల్ రాజు

ఆదివారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ నరేంద్ర మోడీ ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ సంబంధించిన గ్యాస్ సిలిండర్ మరియు గ్యాస్ స్టవ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆ తదుపరి బిబిజెపి నాయకులు, మహిళా సర్పంచ్ గూడెల్లి స్వప్న ని మరియు జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వని మహిళా దినోత్సవం పురస్కరించుకొని సన్మానించడం జరిగింది .ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకురాలు గూడెపుపల్లి సర్పంచ్ గూడెల్లి స్వప్న భాస్కర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా మహిళల కోసం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారని అన్నారు. మహిళల వంటింటి కష్టాలు దూరం చేయడం కోసం ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లను సులభతరం చేశారని అన్నారు. ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ లేని పేదలకు ఉచిత గ్యాస్ పంపిణీ కోసం ఉజ్వల పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీ కూడా అందిస్తున్నారని తెలియజేశారు. అంగన్వాడి, మహిళా సంఘ భవన నిర్మాణాల కు నిధులు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారానే సమకూర్తున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. అంగన్వాడీ ద్వారా మహిళలకు పోషకాహారం నరేంద్ర మోడీ ప్రభుత్వ ద్వారానే అందుతుందని అన్నారు. స్వయం ఉపాధి కి సంబంధించి ముద్ర లోన్ ఇతరత్రా ఆర్థిక సహాయం విషయంలో అనేకమైన పథకాలు తీసుకొచ్చారని అన్నారు. నరేంద్ర మోడీ బేటి బచావో బేటి పడావో నినాదం కొరకు నిర్విరామంగా పని చేశారని అన్నారు. మహిళలకు సంబంధించిన త్రిపుల్ తలాక్ నిషేధ చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. ప్రస్తుతం మహిళ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గర్భాశయ క్యాన్సర్ నిరోధక హెచ్ పి వి వ్యాక్సిన్ టీకాలను14,15 సంవత్సరాల అమ్మాయిలకు ఉచితంగా నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం అందజేయబోతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు గూడెపు పల్లి సర్పంచ్ గూడెల్లి స్వప్న భాస్కర్, సోమరం పేట వార్డు సభ్యులు దుద్దెడ రాజు, దాచారం వార్డు సభ్యులు రాజు , బిజెపి సీనియర్ నాయకులు మేకల మల్లేష్ , బత్తిని సాయి గౌడ్, దేశెట్టి శ్రీనివాస్, కొలనూరు ముత్తవ్వ, అమ్ముల అశోక్ , బూత్ అధ్యక్షుడు తుమ్మలపల్లి కమలాకర్ రావు, పయ్యావుల బాలయ్య , నాయకులు కూనబోయిన పరుశురాములు, మేకల శ్రీనివాస్ మరియు 22 మంది ఉజ్వల పథకం లబ్ధిదారులు భారత్ గ్యాస్ అధినేత నలమాచు శ్రీనివాస్ పాల్గొన్నారు

# మహిళలు అబలలు కాదు సమాజ మార్పుకు మార్గదర్శులు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి

మేకార్తి దినపత్రిక,

సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమైనది. కుటుంబం నుంచి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సాధారణ గృహిణి స్థాయి నుంచి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మీద ఉన్న అభిమానంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టి ప్రస్తుతం నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల జీవితం అనేక సవాళ్లు, కష్టాలతో నిండినప్పటికీ వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగడం మహిళల ప్రత్యేకతగా నిలుస్తోంది. "గాయాలను గుండెల్లో దాచుకుని గర్వంగా నవ్వడం నేర్చుకున్నాను... పడిపోతూ కూడా నిలబడటం నేర్చుకున్నాను. నిశ్శబ్దంగా కనిపించినా నిర్ణయాల్లో గర్జించే శక్తి మహిళదే" అనే భావన మహిళల జీవితాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. మహిళలను అబలలు అని భావించే కాలం ముగిసింది. నేటి మహిళలు తమ ప్రతిభ, ధైర్యంతో ప్రతి రంగంలో ముందంజలో నిలుస్తున్నారు. ఒకప్పుడు మహిళల ఎదుగుదలను



అడ్డుకోవాలని ప్రయత్నించిన చేతులే నేడు వారి విజయాలకు చప్పట్లు కొడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఎదురైన ప్రతి కష్టం, ప్రతి విమర్శ మహిళలను మరింత బలంగా మారుస్తోంది. కన్నీళ్లు పొంగిన ప్రతి క్షణం మహిళల్లో కొత్త ఆత్మవిశ్వాసం, కొత్త పోరాటస్ఫూర్తిని మేల్కొలుపుతోంది. సమాజంలో నిరాశలో ఉన్న మహిళలకు ధైర్యం నింపుతూ ఆశాజ్యోతిగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండా విద్య, ఉద్యోగం, రాజకీయాలు, వ్యాపారం వంటి అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ అభివృద్ధికి దోహదపడుతున్నారు. ఇల్లు నుంచి దేశం వరకు ప్రతి రంగంలో వెలుగునిచ్చే మహిళలందరికీ వందనాలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రతి మహిళకు నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశంలో ఇనగాల

మేకార్తి దినపత్రిక,

హనుమకొండ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశంలో హనుమకొండ డీసీసీ అధ్యక్షులు మరియు వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధ్యక్షతన హనుమకొండ కలెక్టరేట్ (×ణూజ)లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ (డీసీసీ) అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) 2016 జూలైలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా ఏర్పాటు చేయబడిందని, అంతకుముందు ఉన్న 'డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ' స్థానంలో ఇది వచ్చిందని, ఆయా జిల్లాకు చెందిన సీనియర్ లోక్‌సభ ఎంపీ వ్యవహరిస్తూ ఉండేవారని, ఇప్పుడు ప్రస్తుతం హనుమకొండ జిల్లాకు ఎంపీ కడియం



కావ్య అధ్యక్షురాలిగా మరియు జిల్లా కలెక్టర్ ఈ కమిటీకి మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. గత త్రైమాసిక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై జరిగిన పురోగతిని ఈ సమావేశంలో చర్చించారు. ప్రజాప్రతినిధులు మరియు అధికారుల మధ్య సమన్వయాన్ని పెంచి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అన్నారు. పథకాల అమలులో అవినీతికి తావులేకుండా 'మినిమమ్ గవర్నమెంట్ - మాగ్జిమమ్ గవర్నెన్స్' సూత్రంతో పనిచేస్తే తప్పకుండా అమలవుతాయని అన్నారు. ఈ కమిటీ సుమారు 43 కంటే ఎక్కువ కేంద్ర పథకాలను సమీక్షిస్తుందని, వాటిలో ముఖ్యమైనవి అయిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్), ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గృహ నిర్మాణం), స్వచ్ఛ భారత్ మిషన్, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం)డ ఆయుష్మాన్ భారత్, పీఎం ఉజ్వల యోజన (గ్యాస్ కనెక్షన్లు), అమృత్ (ఏ ఎం ఆర్ యు టి)స్మార్ట్ సిటీ పనులు, పీఎం ముద్రా యోజన (రుణాలు) ను లబ్దిదారులకు అందేలా చూడాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం మరియు జిల్లా సమగ్రాభివృద్ధిపై మాట్లాడుతూ జిల్లాలోని సామాన్యుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెల్లారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పర్యవేక్షించాలని ఆయన గట్టిగా కోరారు. ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి వివిధ అభివృద్ధి పథకాల పురోగతిని సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న అడ్డంకులను తొలగించాలని సూచించారు. ఎంపీ కడియం కావ్యతో కలిసి, జిల్లా యంత్రాంగం నిబద్ధతతో పనిచేసి హనుమకొండను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పేదలకు అందాల్సిన రేషన్, పెన్షన్లు మరియు విద్య, వైద్య సౌకర్యాలలో ఎలాంటి జాప్యం జరగకూడదని, ప్రతి రూపాయి ప్రజల కోసమే ఖర్చు కావాలని ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కె.ఆర్.నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, మేయర్ గుండు సుధా రాణి, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పేయి మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి వందనం సమాజ మార్పుకు మహిళలే దారిదీపం

మేకార్తి దినపత్రిక,

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారత, హక్కులు, సమానత్వం గురించి సమాజం మరోసారి ఆలోచించాల్సిన అవసరం ఉందని శాతావాహన యూనివర్సిటీకి చెందిన ఎం. మాధురి పేర్కొన్నారు. మహిళలు కేవలం కుటుంబాన్ని మాత్రమే కాకుండా సమాజం, దేశ అభివృద్ధికి కూడా కీలక శక్తిగా నిలుస్తున్నారని తెలిపారు. స్త్రీ అంటే సృష్టి, అప్యాయత, ధైర్యం, త్యాగానికి ప్రతిరూపమని ఆమె పేర్కొన్నారు. తల్లిగా, కూతురిగా, సోదరిగా, ఇల్లాలిగా, ఉద్యోగిగా అనేక బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ కుటుంబాన్ని, సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నది మహిళా శక్తేనని చెప్పారు. మహిళా దినోత్సవం కేవలం శుభాకాంక్షలు చెప్పుకునే రోజు మాత్రమే కాదని, మహిళల హక్కులు, సమానత్వం, సాధికారత గురించి గుర్తుచేసుకునే ప్రత్యేక దినమని తెలిపారు. చరిత్రలో ఓటు హక్కు, సామాజిక సమానత్వం కోసం మహిళలు చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకునే రోజుగా ఈ దినోత్సవం నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళలు విద్య, వైద్యం, అంతరిక్షం, రక్షణ, వ్యాపారం వంటి అనేక రంగాల్లో ప్రతిభ చాటుతూ ముందుకు సాగుతున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇంకా వివక్ష, అణిచివేత, వేధింపులు కొనసాగుతున్నాయని



అన్నారు. ఈ పరిస్థితులు పూర్తిగా తొలగిపోవాలని, మహిళలు భయం లేకుండా స్వేచ్ఛగా జీవించే సమాజం ఏర్పడాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో కూడా మహిళలకు మరింత ప్రాధాన్యం కల్పిస్తే వారు మరింత బలంగా ముందుకు దూసుకెళ్లగలరని పేర్కొన్నారు. మహిళా సాధికారత అంటే కేవలం అవకాశాలు కల్పించడం మాత్రమే కాకుండా, వారిని గౌరవించడం, నిర్ణయాధికారంలో భాగస్వాములుగా చేయడం కూడా ముఖ్యమని చెప్పారు. ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబమే కాదు, ఒక తరం చదువుకున్నట్లేనని అన్నారు. ఇళ్లలో, కార్యాలయాల్లో మహిళలకు భద్రత, గౌరవం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ మహిళా శక్తికి వందనం చేస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎం. మాధురి, శాతావాహన యూనివర్సిటీ

# ఇల్లు లేని నిరుపేదలకు అండగా షబ్బీర్ అలీ

- లబ్ధిదారులకు బట్టలు అందజేసిన సర్పంచ్ ఐరెని నరసయ్య

మేకార్తి దినపత్రిక,

దోమకొండ. ఇల్లు లేని నిరుపేదలకు మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అండగా నిలుస్తున్నారని దోమకొండ సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ జెడ్పిటిసి తీగల తిర్మల్ గౌడ్ అన్నారు. శనివారం దోమకొండలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమంలో వారు



పాల్గొన్నారు. లబ్ధిదారులు సాహెబ్ గారి గంగామణి- బాలయ్య, సాహెబ్ గారి ఇందిర- లక్ష్మీపతిల గృహప్రవేశాల సందర్భంగా వారికి మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్ బట్టలను అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతోనే నిరుపేదలకు ఇల్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలు, గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో నిరుపేదలు సంబర పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు అబ్రబోయిన స్వామి, తాటిపల్లి శ్రీకాంత్, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి నాయకులు నల్లపు శ్రీనివాస్. నర్సారెడ్డి, మల్లేష్ యాదవ్, శమ్మీ, డాక్టర్ రాజు, అబ్రబోయిన రాజు, నయీమ్, నర్సింలు, మహమ్మద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సీఎం డి

**- స్వాగతం పలికిన జీఎం షాలెం రాజ్**

మేకార్తి దినపత్రిక
కొత్తగూడెం :సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సిఎండి డా॥ బుద్ధప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ .సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డా॥ బుద్ధప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ కొత్తగూడెం ఏరియాలోని ఉపరితల భూగర్భ గనులలో పర్యటించారు. ముందుగా వారు నూతనంగా అనుమతులు వచ్చిన వీకే కోల్ మైన్స్ కు వచ్చారు ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు వారిని పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు.అలాగే సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు స్వాగతం పలికారు. వీకే కోల్ మైన్స్ నందు మొదటిసారిగా ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా చేయు లారీకి పచ్చ జెండా ఊపి చైర్మన్ బొగ్గు రవాణాలను ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు వికే సిఎం వ్యూ పాయింట్ నుండి వీకే కోల్ మైన్స్ యొక్క భౌగోళిక స్థితిని వికే సిఎం యొక్క ఉత్పత్తి ఉత్పాదకత పనితీరు, భద్రతా చర్యలు, ఉత్పత్తి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం గనుల ప్రాంతాలను పరిశీలిస్తూ కార్మికుల పనితీరును, భద్రతా ప్రమాణాలను తెలుసుకున్నారు. గనులలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. కార్మికులు సురక్షితంగా పని చేయడానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనుల ఉత్పత్తి లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై చర్చించారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి అధికారులు, కార్మికులు సమన్వయంతో పని చేయాలని కార్మిక సంఘ నాయకులు కూడా సహకరించాలని చైర్మన్ పేర్కొన్నారు. ఉత్పత్తి పెంపు, ఖర్చుల తగ్గింపు, పర్యావరణ పరిరక్షణ



వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.కార్మిక సంక్షేమం సంస్థకు అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, కార్మికుల ఆరోగ్యం, విద్య, నివాస సదుపాయాల మెరుగుదలకు సింగరేణి యాజమాన్యం కట్టుబడి ఉందని తెలిపారు. సింగరేణి ప్రాంత అభివృద్ధికి సంస్థ పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వెల్లడించారు.అనంతరం వారు పద్మావతి భూగర్భ గనిని సందర్శించి గని యందు బొగ్గు ఉత్పత్తికి వినియోగించే కంటిన్యూస్ మైనర్ ఎల్.హెచ్.డి యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు తదుపరి వారు అండర్ గ్రౌండ్ మైన్ లోనికి దిగి మ్యాన్ రైడింగ్ సిస్టం, అండర్ గ్రౌండ్ లోని పంపింగ్ స్టేషన్, సబ్ స్టేషన్ కంటిన్యూస్ మైనర్ పని స్థలాలలో సంబంధిత అధికారులతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గారితో పాటు సింగరేణి సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్య నారాయణ , కొప్పుల వెంకటేశ్వర్లు, ఎం. తిరుమలరావు రావు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు , జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు,ఏఐటియూసి సెంట్రల్ సెక్రెటరీ వి.వెంకట్, కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అలాగే కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణరాజు, వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి. నరసింహారావు, ఏజెంట్ పద్మావతి గని రామ్ భరోస్ మహతో, వికేసిఎం మేనేజర్ రామచంద్ర మురళి, పద్మావతి ఖని మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్ అలాగే కొత్తగూడెం ఏరియాలోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభం

**- సుజాతనగర్ పీహెచ్‌సీలో వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్**

మేకార్తి దినపత్రిక

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు : జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్ వైద్యులు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూక్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు ఈ వైద్య శిబిరాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు శిబిరాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రక్తపరీక్షలు, కీళ్ల సమస్యలకు సంబంధించిన పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు వంటి ఆరోగ్య పరీక్షలను ప్రజలు చేయించుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు.అవసరమైతే రోగులను కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసి అక్కడ అందుబాటులో ఉన్న అన్ని ప్రధాన పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్, ఎక్స్-రే వంటి పరీక్షలు అందుబాటులో ఉన్నందున అవసరమైన వారికి అక్కడ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ఉచిత వైద్య శిబిరాలను దశల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు సుజాతనగర్, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రతిరోజు రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చొప్పున ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు.ఈ వైద్య శిబిరాలలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ, డెంటల్, ఆప్తమాలజీ వంటి ఆరు విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు.



శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు అవసరమైతే మెరుగైన చికిత్స కోసం పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ ఉచిత వైద్య శిబిరాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు ఈ సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, తాసిల్దార్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ రమేష్, ఎంపీడీవో భారతి సంబంధిత శాఖల అధికారులు వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కట్టారాంపూర్ పీహెచ్‌సీలో ఉచిత వైద్య శిబిరం

**- వివిధ విభాగాల నిపుణుల సేవలు ప్రజల నుంచి విశేష స్పందన**

మేకార్తి దినపత్రిక
తెలంగాణలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల్లో ఉచిత మెగా హెల్త్ క్యాంపులను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శనివారం కరీంనగర్



పట్టణంలోని కట్టారాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిపుణుల ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.గైనకాలజీ, దంత వైద్యం, జనరల్ మెడిసిన్, శిశు వైద్యం, ఆర్థోపెడిక్, కంటి వైద్య విభాగాలకు చెందిన నిపుణులు రోగులను పరీక్షించి తగిన వైద్య సూచనలు అందించారు. అవసరమైన వారికి రక్తపరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు.పట్టణంతో పాటు సమీప గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నిపుణుల వైద్య సేవలు అందించడంలో ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డివిజన్ 41 కార్పొరేటర్ రేణుక శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటమణ, పీఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సనా, కట్టారాంపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ నవ్య, డాక్టర్ ప్రణీత (సిఓ), సిబ్బంది నర్సులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# గురుకుల ఘటనపై చర్యలు తీసుకోవాలి

**- విద్యార్థి అదృశ్యంపై సమగ్ర విచారణ జరిపించాలి**
**బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**
**- బీసీఅజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్**

మేకార్తి దినపత్రిక
హుజురాబాద్ పట్టణంలోని బోర్నపల్లి మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఇటీవల జరిగిన విద్యార్థి దాడి



ఘటన, విద్యార్థి అదృశ్యంపై సమగ్ర విచారణ జరిపించాలని బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ డిమాండ్ చేశారు.గురుకుల పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాసంస్థలుగా ఉండాలని, కానీ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని ఆయన అన్నారు. విద్యార్థుల్లో పెరుగుతున్న ఒత్తిడి, మానసిక సమస్యలు, సరైన పర్యవేక్షణ లోపం కారణంగా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.విద్యార్థి అదృశ్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మానసిక కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు.విద్యార్థుల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు గురుకులాల కోసం పక్కా భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఏడవ వార్డులో పందుల వీరవిహారం.... భయాందోళనలో కాలనీవాసులు

**- అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ఏడవ వార్డులో పరిశుభ్రత లోపం ఉందని కాలనీవాసులు చెబుతున్నారు. అచ్చంపేట నుండి చౌటపల్లి వెళ్లే దారిలో చెరువు ఆవరణంలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రయాణికులను



చుట్టుపక్కల కాలనీ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పందుల సంచారం వల్ల అపరిశుభ్రత పెరిగి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా చెరువు ఆవరణంలో చనిపోయిన వారి దుస్తులు పరుపులు, చెత్త వేయడంతో డంపింగ్ యార్డ్ లాగా తయారయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంలో పలుమార్లు మున్సిపాలిటీ అధికారులకు కౌన్సిలర్ల ద్వారా వినతి పత్రాలు అందించినా కూడా ఎలాంటి ఫలితం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి జనసంచారం ఉన్న ప్రాంతంలో పందులు సంచరించకుండా నివారణ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు, కాలనీవాసులు తదితరులు డిమాండ్ చేశారు.

# కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకు సంతకాల సేకరణ

**- ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నడింపల్లి గ్రామంలో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో "బాల్యవివాహాలు లేని భారతదేశం" కోసం శనివారం ఉదయం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా బాలల హక్కులను పరిరక్షించడం సమాజంలో ఉన్న అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. బాల్యవివాహాల నిర్మూలనలో యువకులు ముందుండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో పాటు కోనేరు సంస్థ నిర్వాహకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం మరియు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

మేకార్తి దినపత్రిక, మార్చ్ 08 వేములవాడ
వేములవాడ మున్సిపల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పట్టణంలోని త్రినేత్ర ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.మహిళ దినోత్సవం పునస్కరించుకొని మహిళల కోసం ముగ్గుల పోటీలు, ఆటల పోటీల తోపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు..ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను, నిర్వహించిన ఆటల పోటీలను ఆయన వీక్షించి పాల్గొన్న మహిళలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందించారు.

# అంతర్జాతీయ మహిళల దినోత్సవం వేడుకలు

మేకార్తి దినపత్రిక, మార్చ్ 08 కరీంనగర్ ప్రతినిధి
సమాజ నిర్మాణంలో, మహిళలు కీలకంగా ఉంటారని మహిళల ఐక్యత వల్ల మహిళలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (త్రా×) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా అన్నారు.ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యాలయంలో మహిళల సమావేశం నిర్వహించి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా



పోయిందని మహిళల పట్ల వివక్షత, ఆధిపత్యం లేనప్పుడే మహిళలకు నిజమైన స్వతంత్రం వచ్చినట్టు అని అన్నారు...

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com